క్లుప్తంగా

తెయూలో హెల్ప్ డెస్క్



తెయూ(డిచ్‌పల్లి): ఏబీవీపీ తెలంగాణ యూని వర్సిటీ శాఖ ఆధ్వర్యంలో బుధవారం ఆర్ట్స్ అండ్ సైన్స్ కళాశాల వద్ద హెల్ప్‌డెస్క్ ఏర్పాటు చేశారు. సీపీ జీఈటీ రెండవ ఫేజ్ కౌన్సెలింగ్ ద్వారా తెలంగాణ యూనివర్సిటీలో నూతన ప్రవేశాల కోసం వచ్చిన విద్యార్థులకు సాయం అందించారు. ఏబీవీపీ వర్సిటీ అధ్యక్షుడు సాయికుమార్ మాట్లాడుతూ.. విద్యార్థులకు ఎలాంటి సందేహాలు ఉన్న ఏబీవీపీ నాయకులను సంప్రదించాలని సూచించారు. అనిల్, అజయ్ తదితరులు పాల్గొన్నారు.

ప్రజలు అప్రమత్తంగా ఉండాలి



సిరికొండ: సైబర్ మోసాలపై ప్రజలు అప్రమత్తంగా ఉండాలని ఎస్సై ఎల్ రామ్ సూచించారు. మండలంలోని వర్జన్‌తండాలో బుధవారం పోలీసు కళాజాత నిర్వహించారు. ఈసందర్భంగా ఎస్సై మాట్లాడుతూ.. గంజాయి తదితర మత్తు పదార్థాలకు యువత దూరంగా ఉండాలన్నారు. సైబర్ మోసాలు రోజురోజుకు పెరుగుతున్నందున ఫోన్‌లకు వచ్చే అపరిచిత మెసేజ్, కాల్స్‌కు స్పందించవద్దన్నారు. కళా బృందం సభ్యులు సైబర్ క్రైమ్, మంత్రాలు, మూఢనమ్మకాలు, రోడ్డు భద్రతా నియమాలపై అవగాహన కల్పించారు.

సభను విజయవంతం చేయండి



నిజామాబాద్‌అర్బన్: జిల్లా కేంద్రంలో ఈనెల 20న జరిగే పీడీఎస్‌యూ అర్ధ శతాబ్ది సభను విజయవంతం చేయాలని జిల్లా ప్రధాన కార్యదర్శి జన్నారపు రాజేశ్వర్ పిలుపునిచ్చారు. నగరంలోని నీలం రామచంద్రయ్య భవన్‌లో బుధవారం నిర్వహించిన సమావేశంలో ఆయన మాట్లాడారు. పీడీఎస్‌యూ నాయకులు, పూర్వ ప్రతినిధులు, విద్యార్థులు సభకు హాజరై, విజయవంతం చేయాలని కోరారు. నాయకులు ప్రిన్స్,మనోజ్,రాహుల్, రాజు ఉన్నారు.

ఇందూరు తిరుమలలో ఆర్మూర్ ఎమ్మెల్యే పూజలు



మోపాల్: మండలంలోని నర్సింగ్‌పల్లిలోగల ఇందూరు తిరుమల శ్రీవేంకటేశ్వర స్వామి ఆలయంలో బుధవారం ఆర్మూర్ ఎమ్మెల్యే పైడి రాకేష్‌రెడ్డి ప్రత్యేక పూజలు చేశారు. ఈసందర్భంగా ఆలయ వేద పండితులు ఆయనకు తీర్థప్రసాదాలు అందించి, ఆశీర్వదించారు. అనంతరం బీజేపీ మండల అధ్యక్షుడు ద్యాప రవికుమార్ ఆధ్వర్యంలో పైడి రాకేష్‌రెడ్డికి శ్రీరాముడి చిత్రపటాన్ని అందించి, సన్మానించారు. నాయకులు నవీన్‌రెడ్డి, లక్ష్మణ్, బండి సాయిలు, దండు కిరణ్, మేర సతీష్, తదితరులు పాల్గొన్నారు.

పశువులకు టీకాలు



జక్రాన్‌పల్లి: మండలంలోని కలిగోట్ గ్రామంలో బుధవారం పశు సంవర్ధకశాఖ ఆధ్వర్యంలో పశువైద్య సిబ్బంది పశువులకు గాలికుంటు వ్యాధి నివారణ టీకాలను వేశారు. సుమారు 39 ఆవులు, 840 గేదెలకు టీకాలు వేసినట్లు మండల పశువైద్యాధికారి శిరీష తెలిపారు. గోపాలమిత్ర రాజ్‌కుమార్, అశోక్, వీడీసీ సభ్యుడు రవిరెడ్డి తదితరులు పాల్గొన్నారు.

ఘనంగా ప్రపంచ అనస్థీషియా దినోత్సవం



నిజామాబాద్‌నాగారం: నగరంలోని ప్రభుత్వ మెడికల్ కళాశాలలో బుధవారం ప్రపంచ అనస్థీషియా దినోత్సవం ఘనంగా నిర్వహించారు. ఈసందర్భంగా ఐఎస్ఏ సభ్యులు సుధాకర్, రామకృష్ణ చైతన్య, సునీల్‌రావు, జీజీహెచ్ సూపరిండెంట్ ప్రతిమారాజ్, రవినాగప్రసాద్ కార్యక్రమంలో పాల్గొని, మాట్లాడారు. ప్రభుత్వ వైద్యకళాశాల నిజామాబాద్ అనస్థీషియా వైద్యులు, పీజీ విద్యార్థులు తదితరులు ఉన్నారు.

ఫీజు బకాయిలు విడుదల చేయాలి

- ప్రైవేటు డిగ్రీ, పీజీ కళాశాలల అసోసియేషన్ నాయకుల డిమాండ్
- నగరంలో కాలేజీ యాజమాన్యాల నిరసన



నగరంలో మానవహారం నిర్వహిస్తున్న కళాశాలల ప్రతినిధులు, సిబ్బంది

నిజామాబాద్‌అర్బన్: రాష్ట్ర ప్రభుత్వం వెంటనే స్పందించి ప్రైవేటు కళాశాలలకు ఫీజు రీయింబర్స్‌మెంట్, ఉపకార వేతనాల బకాయిలను విడుదల చేయాలని ప్రయివేటు డిగ్రీ, పీజీ కళాశాలల అసోసియేషన్ ప్రతినిధులు డిమాండ్ చేశారు. ఈమేరకు నగరంలో వారు బుధవారం నిరసన ప్రదర్శనలు, ర్యాలీలు, మానవహారం చేపట్టారు. అసోసియేషన్ నాయకులు మాట్లాడుతూ.. ఒక్కో కాలేజీలో దాదాపుగా 30 మంది ఉద్యోగులు ఉన్నారని, వారందరికీ జీతభత్యాలు గత కొన్ని నెలల నుంచి అందకపోవడంతో ఇబ్బందులు పడుతున్నారన్నారు. ఇప్పటికైనా ప్రభుత్వం స్పందించి తమ సమస్యలను పరిష్కరించాలన్నారు. అనంతరం నగరానికి వచ్చిన ఎమ్మార్పీఎస్ వ్యవస్థాపక అధ్యక్షుడు మందకృష్ణ మాదిగకు వారు సమస్యలను విన్నవించారు. అసోసియేషన్ అడ్వైజర్ అరుణ్ కుమార్, అధ్యాపకులు, సిబ్బంది నరాల సుధాకర్, బాలకృష్ణ, శ్రీనివాస్, దత్తు, సందేష్ తదితరులు పాల్గొన్నారు.

ఎస్ఎఫ్‌ఐ ఆధ్వర్యంలో..

తెయూ(డిచ్‌పల్లి): ఫీజు రీయింబర్స్‌మెంట్, స్కాలర్‌షిప్ ప్రభుత్వం వేసే బిక్ష కాదని, అవి విద్యార్థుల హక్కు అని భారత విద్యార్థి ఫెడరేషన్ (ఎస్ఎఫ్‌ఐ) జిల్లా కార్యదర్శి విగ్నేష్ పేర్కొన్నారు. గత మూడు సంవత్సరాలుగా పెండింగ్‌లో ఉన్న స్కాలర్‌షిప్, ఫీజు రీయింబర్స్‌మెంట్ బకాయిలను వెంటనే విడుదల చేయాలని డిమాండ్ చేశారు. ఈమేరకు బుధవారం తెలంగాణ యూనివర్సిటీ ఎస్ఎఫ్‌ఐ కమిటీ ఆధ్వర్యంలో న్యూ బాయ్స్ హాస్టల్ ఎదుట రాష్ట్ర ప్రభుత్వ దిష్టిబొమ్మను దహనం చేశారు. ప్రభుత్వం స్పందించి ప్రయివేట్ డిగ్రీ, పీజీ కళాశాలల యాజమాన్యాలతో చర్చించి సమస్యను పరిష్కరించాలన్నారు. నాయకులు దినేష్, చక్రి, జీశన్, అశోక్, అసలం తదితరులు పాల్గొన్నారు.





ర్యాలీ నిర్వహిస్తున్న ప్రైవేటు కళాశాలల యాజమాన్యాలు.. తెయూ క్యాంపస్‌లో రాష్ట్ర ప్రభుత్వ దిష్టిబొమ్మను దహనం చేస్తున్న ఎస్ఎఫ్‌ఐ నాయకులు

వైభవంగా శ్రీవారి వసంతోత్సవం



శ్రీలక్ష్మీ వేంకటేశ్వర స్వామి వారిని పల్లకిలో ఊరేగిస్తున్న భక్తులు



స్వామి వారికి వసంతోత్సవం నిర్వహిస్తున్న పండితులు, పాల్గొన్న భక్తులు

డిచ్‌పల్లి(నిజామాబాద్‌రూరల్): మండలంలోని టీఎస్ఎస్‌పీ ఏడో బెటాలియన్‌లోగల శ్రీలక్ష్మీ వేంకటేశ్వరస్వామి వారి బ్రహ్మోత్సవాలు వైభవంగా కొనసాగుతున్నాయి. ఉత్సవాల్లో భాగంగా బుధవారం పండితులు స్వామివారికి ఆరాధన, నిత్యహవనము, బలి హరణము, స్వామి వారికి వసంతోత్సవం, డోలోత్సవం నిర్వహించారు. సాయంత్రం నిత్యహవనము, హారతి, తీర్థప్రసాద వితరణ కార్యక్రమాలు నిర్వహించారు. విక్టరీ స్కూల్ మేనేజ్‌మెంట్ గంగాధర్ దంపతులు భక్తులకు అన్నదానం ఏర్పాటు చేశారు.

నేడు రథోత్సవం..

శ్రీవారి బ్రహ్మోత్సవాల్లో భాగంగా గురువారం స్వామి వారికి రథోత్సవం నిర్వహించనున్నారు. కార్యక్రమంలో త్రిదండి దేవనాథ జీయర్‌స్వామి పాల్గొంటారని, భక్తులు పెద్ద సంఖ్యలో వేడుకలకు హాజరుకావాలని ఆలయకమిటీ సభ్యులు పిలుపునిచ్చారు.

రైతాంగాన్ని రాష్ట్ర ప్రభుత్వం నిర్లక్ష్యం చేస్తోంది



పెర్కిట్(ఆర్మూర్): ఎన్నికల్లో అడ్డగోలు హామీలు ఇచ్చి, తీరా అధికారం చేపట్టాక కాంగ్రెస్ ప్రభుత్వం రైతాంగాన్ని నిర్లక్ష్యం చేస్తోందని రైతు జేఏసీ నాయకుడు, ఆర్మూర్ మార్కెట్ కమిటీ మాజీ వైస్ చైర్మన్ ఇట్టెడి లింగారెడ్డి ఎద్దేవా చేశారు. ఆలూర్‌లో బుధవారం నిర్వహించిన విలేకరుల సమావేశంలో ఆయన మాట్లాడారు. కాంగ్రెస్ ఎన్నికల హామీల్లో వరి ధాన్యానికి రూ.500 బోనస్ ప్రకటించి ప్రస్తుతం సన్న రకానికి మాత్రమే బోనస్ అనడం సబబు కాదన్నారు. రుణమాఫీ అసంపూర్తిగానే నిలిచిపోయిందని అలాగే రైతుబంధు సైతం ఇవ్వకపోవడం చూస్తుంటే రైతుల పట్ల ప్రభుత్వానికి చిత్తశుద్ధి లేదని స్పష్టమవుతుందన్నారు. ఇప్పటికైన ప్రభుత్వం రైతులను ఆదుకోవాలని డిమాండ్ చేశారు. రైతులు సోమ ఎర్రన్న, మగ్గిడి నర్సయ్య, గడ్డం భూమా రెడ్డి, ఆకిడి శ్రీను, రాంచంద్రపల్లి చిన్నయ్య తదితరులు పాల్గొన్నారు.

పట్టభద్రులు ఓటరుగా నమోదు చేసుకోవాలి



పెర్కిట్(ఆర్మూర్): పట్టభద్రుల ఎమ్మెల్సీ ఎన్నికల్లో ఓటు హక్కును సద్వినియోగం చేసుకోవడానికి అర్హులైన పట్టభద్రులు ఓటరుగా నమోదు చేసుకోవాలని తెలంగాణ ఉద్యమ నాయకుడు అబ్బగోని అశోక్ గౌడ్ సూచించారు. పెర్కిట్‌లోని శ్రీవైష్ణవి అసోసియేషన్ ఆఫ్ కన్సల్టెన్సీలో ఓటు నమోదు కోసం బుధవారం ఆయన ప్రత్యేక కౌంటర్లను ఏర్పాటు చేశారు. ఈసందర్భంగా ఆయన మాట్లాడుతూ.. డిగ్రీ మెమో లేదా ప్రొవిజనల్ సర్టిఫికేట్, ఓటరు ఐడీ కార్డు, పాస్‌పోర్టు సైజ్ ఫోటో, ఆధార్ కార్డుతో ప్రత్యేక కౌంటర్లలో తమ ఓటు హక్కును నమోదు చేసుకోవాలని సూచించారు. పట్టభద్రులు ఫారం నెంబరు-18లో తమ వివరాలను పొందుపరిచి నవంబరు 6లోగా ఓటును నమోదు చేసుకోవాలన్నారు. సందేహాలు ఏమైనా ఉంటే సమీపంలోని తహసీల్దార్ కార్యాలయంలో సంప్రదించాలని సూచించారు.

పశువులకు టీకాలు తప్పక వేయించాలి



మదన్‌పల్లిలోని పశువైద్యశిబిరాన్ని తనిఖీ చేస్తున్న జిల్లా పశువైద్యాధికారి జగన్నాథచారి



కోమన్‌పల్లి గ్రామంలో పశువులకు టీకాలు వేస్తున్న పశువైద్య సిబ్బంది

మాక్లూర్: అన్ని గ్రామాల్లోనూ పశువులకు గాలికుంటు వ్యాధి నిరోధక టీకాలు తప్పక వేయించాలని జిల్లా పశువైద్యాధికారి జగన్నాథచారి అన్నారు. మండలంలోని మదన్‌పల్లి, మదన్‌పల్లి క్యాంప్‌లలో మండల పశువైద్యాధికారులు నిర్వహిస్తున్న గాలికుంటు వ్యాధి నిరోధక టీకాల వైద్యశిబిరాలను బుధవారం ఆయన తనిఖీ చేశారు. సిబ్బందితో మాట్లాడి వివరాలు అడిగి తెలుసుకున్నారు. మండల పశువైద్యులు కిరణ్‌దేశ్‌పాండే పాల్గొన్నారు.

పెర్కిట్(ఆర్మూర్): ఆర్మూర్ మండలం కోమన్‌పల్లి గ్రామంలో బుధవారం పశువులకు ఉచితంగా గాలికుంటు వ్యాధి నివారణ టీకాలను మండల పశుసంవర్ధక శాఖ అధికారి లక్కం ప్రభాకర్ వేశారు. పశువైద్య సిబ్బంది రాజేశ్వర్, నాగార్జున, శ్రీనివాస్, అశోక్, గోపాలమిత్రలు రాజన్న, సురేష్ పాల్గొన్నారు.

రుద్రూర్: పోతంగల్ మండలంలోని దోమలెడ్గి గ్రామంలో పాడి పశువులకు పశువైద్యాధికారి సురేష్ టీకాలు వేశారు. సిబ్బంది ఉన్నారు.

బాల్కొండ: మండల కేంద్రంలో పశువులకు ఉచితంగా గాలికుంటు వ్యాధి నివారణ టీకాలను పశువైద్యాధికారి గౌతంరాజు వేశారు. సిబ్బంది రాజు, ప్రణీత్, మల్లేష్, తదితరులు పాల్గొన్నారు.



దోమలెడ్గిలో..



బాల్కొండ మండల కేంద్రంలో..

కరపత్రాల ఆవిష్కరణ



నిజామాబాద్‌అర్బన్: నగరంలోని ధర్మసమాజ్ పార్టీ కార్యాలయంలో బుధవారం పార్టీ కార్యకర్తల 'మహా సమ్మేళనం సభ' కరపత్రాలను జిల్లా అధ్యక్షుడు మహిపాల్ ఆవిష్కరించారు. ఈసందర్భంగా ఆయన మాట్లాడుతూ.. నవంబర్ 3న జరగబోయే మహాసమ్మేళన సభకు ప్రజలందరు భారీగా తరలి రావాలని కోరారు. రాష్ట్ర కార్యదర్శి సుమన్ ప్రేమ్, జిల్లా నాయకులు రాజేశ్వర్, ప్రశాంత్, రమేష్, వివిధ మండలాల అధ్యక్షులు కైలాష్, శ్రీకాంత్, మహిపాల్, కిషన్,ముఖ్య కార్యకర్తలు పాల్గొన్నారు.

విధుల్లో చేరిన కొత్త టీచర్లు



సిరికొండ: మండలంలోని వివిధ పాఠశాలల్లో బుధవారం కొత్త టీచర్లు విధుల్లో చేరారు. ప్రాథమిక పాఠశాలల్లో 46 మంది, ఉన్నత పాఠశాలల్లో ఆరుగురు విధుల్లో చేరారు. మండల విద్యావనరుల కేంద్రంలో ఎంఈవో రాములును కలిసి వారు రిపోర్ట్ చేశారు.

18న రైతు సదస్సు



సిరికొండ: జిల్లా కేంద్రంలో ఈ నెల 18న రైతు సదస్సు నిర్వహిస్తున్నట్లు సంఘం ఆర్మూర్ డివిజన్ కార్యదర్శి కారల్‌మార్క్స్ తెలిపారు. గడ్కోల్ గ్రామంలో బుధవారం ఏర్పాటు చేసిన సమావేశంలో ఆయన మాట్లాడారు. జిల్లా కేంద్రంలోని నీలం రామచంద్రయ్య భవన్‌లో జరిగే సదస్సును విజయవంతం చేయాలని కోరారు. సదస్సులో వ్యవసాయ అనుబంధ రంగాలు, వాటి అభివృద్ధి అనే అంశంపై చర్చించనున్నట్లు తెలిపారు. నిమ్మల భూమేష్, చిన్న గంగాధర్, సంజీవ్ తదితరులు పాల్గొన్నారు.

బాధ్యతల స్వీకరణ



సుభాష్‌నగర్: నగరంలోని టౌన్-2 ఏడీఈగా ప్రసాద్‌రెడ్డి బుధవారం బాధ్యతలు స్వీకరించారు. గతంలో ఇక్కడ ఏడీఈగా తోట రాజశేఖర్ విధులు నిర్వర్తించగా, ఆయన రిలీవ్ అయ్యారు. తోట రాజశేఖర్ బదిలీల్లో భాగంగా పవర్ హౌజ్ కన్‌స్ట్రక్షన్ ఏడీఈగా బదిలీపై వెళ్లారు. అనంతరం తోట రాజశేఖర్, ప్రసాద్‌రెడ్డిని ఉద్యోగులు, సిబ్బంది సన్మానించారు.

పరీక్షలకు అనుమతించేలా చర్యలు తీసుకోండి

ఆర్మూర్‌టౌన్: తమను ఇంటర్నల్ పరీక్షలకు అనుమతించేలా క్షత్రీయ ఇంజనీరింగ్ కళాశాలపై చర్యలు తీసుకోవాలని కళాశాల విద్యార్థులు కోరారు. ఈమేరకు వారు బుధవారం పట్టణంలోని తహసీల్దార్ కార్యాలయంలో తహసీల్దార్ గజానన్‌కు వినతిపత్రం అందజేశారు. ఆర్మూర్ మండలం చేపూర్‌లోని క్షత్రీయ ఇంజనీరింగ్ కళాశాలలో తృతీయ సంవత్సరం బీటెక్ విద్యార్థులు పూర్తిగా ట్యూషన్ ఫీజులు ఆధారపడి చదువుతున్నారన్నారు. కాగ ప్రభుత్వం ఫీజు రీయింబర్స్‌మెంట్‌ను కళాశాలలకు చెల్లించడం లేదని, విద్యార్థులు పూర్తి ట్యూషన్ ఫీజు చెల్లిస్తేనే ఇంటర్నల్ పరీక్షలకు అనుమతిస్తామని చెప్పడం సరికాదన్నారు. తమను పరీక్షలకు అనుమతించే విధంగా చూడాలని తహసీల్దార్‌కు కోరారు.

సంక్షిప్తం

పాఠశాలకు కంప్యూటర్ అందజేత



డిచ్‌పల్లి: మండలంలోని యానంపల్లి ఉన్నత పాఠశాలకు బుధవారం ప్రభుత్వ ఉపాధ్యాయుడు తెడ్డు మోహన్ కంప్యూటర్‌ను అందజేశారు. ఎంఈవో శ్రీనివాస్‌రెడ్డి, పాఠశాల హెచ్‌ఎం, సిబ్బంది, దాసరి గణేష్, తదితరులు ఆయనను సత్కరించారు.

నిధుల మంజూరుపై హర్షం



జక్రాన్‌పల్లి: మండలంలోని మునిపల్లి నుంచి అంకాపూర్ వరకు బీటీ రోడ్డు నిర్మాణానికి నిధులు మంజూరు చేయడంపై బీజేపీ కిషన్ మోర్చా జిల్లా అధ్యక్షుడు తిరుపతి రెడ్డి, పార్టీ నాయకులు బుధవారం హర్షం వ్యక్తం చేశారు. ప్రభుత్వం రూ.3కోట్ల 68 లక్షలు నిధులను మంజూరు చేయడంలో కృషి చేసిన ఆర్మూర్ ఎమ్మెల్యే రాకేష్ రెడ్డికి వారు కృతజ్ఞతలు తెలిపారు. నాయకులు వకీల్ గంగారెడ్డి కిషన్ నాయక్ తదితరులు పాల్గొన్నారు.

అంబేడ్కర్, పూలే విగ్రహాలకు పుష్పాభిషేకం



నిజామాబాద్ నాగారం: నగరంలోని వినాయక్‌నగర్‌లోగల అంబేడ్కర్, జ్యోతిబాపూలే విగ్రహాలకు బుధవారం బీసీ సంక్షేమ సంఘం నాయకులు పూలమాలలు వేసి, పుష్పాభిషేకం నిర్వహించారు. ఈసందర్భంగా రాష్ట్ర ప్రభుత్వం కులగణన జీవో 18 జారీ విడుదలపై నిర్ణయం తీసుకోవడంపై హర్షం వ్యక్తం చేస్తున్నట్లు వారు తెలిపారు. సీఎం రేవంత్‌రెడ్డికి, కులగణన కమిటీకి కృతజ్ఞతలు తెలిపారు. సంఘ ప్రతినిధులు ఉపాధ్యక్షుడు బుస ఆంజనేయులు, కరిపే రవీందర్, బసవరాజ్, విజయ్, విష్ణు, దారం భూమన్న, శ్రీనివాస్, శ్రీలత, మురళి పాల్గొన్నారు

అనాథ శవానికి అంత్యక్రియలు



నిజామాబాద్ నాగారం: నగరంలో ఇటీవల ఓ అనాథ వ్యక్తి అనారోగ్యంతో మృతిచెందాడు. దీంతో బుధవారం మృతదేహానికి ఇందూరు యువత స్వచ్ఛంద సేవా సంస్థ సభ్యులు అంత్యక్రియలు నిర్వహించారు. సంస్థ ప్రతినిధులు, పోలీసు సిబ్బంది పాల్గొన్నారు

ఏఎంసీ చైర్మన్‌ను కలిసిన నుడా చైర్మన్..



సుభాష్‌నగర్: నిజామాబాద్ వ్యవసాయ మార్కెట్ కమిటీ చైర్మన్ ముప్ప గంగారెడ్డిని బుధవారం శ్రద్ధానంద్ గంజ్‌లో నుడా చైర్మన్ కేశ వేణు మర్యాదపూర్వకంగా కలిశారు. ఈసందర్భంగా ఆయనను సన్మానించారు. నుడా చైర్మన్‌గా నియమితులైన కేశ వేణుకు ముప్ప గంగారెడ్డి శుభాకాంక్షలు తెలియజేశారు.

నృత్యోత్సవంలో విజయ్ విద్యార్థులు



నిజామాబాద్ అర్బన్: హైదరాబాద్‌లో అక్టోబర్ 2న మహాత్మాగాంధీ జయంతి సందర్భంగా కళాకార్ టీవీ ఆర్ట్స్ అకాడమి ఆధ్వర్యంలో భారతీయం అనే నృత్య ప్రదర్శన నిర్వహించారు. కార్యక్రమంలో వివిధ జిల్లాలోని విద్యార్థులు పాల్గొనగా, నగరంలోని విజయ్ హైస్కూల్ విద్యార్థిలు పాల్గొని, ప్రతిభ కనబర్చారు. అలాగే విద్యార్థులు శ్రేష్ఠ, కార్తీక్, కృతిక, రిశేష, రిధీష, సమన్విత, సహర్ష, సాత్విక, రిహిత, అద్వైత గిన్నిస్ బుక్ ఆఫ్ రికార్డ్స్'లో చోటు సంపాదించారు. ఈసందర్భంగా సదరు విద్యార్థులను బుధవారం పాఠశాల కార్యదర్శి అమృతలత అభినందించారు.

వాల్ పోస్టర్ల ఆవిష్కరణ



బాల్కొండ: మండలంలోని కిసాన్ నగర్‌లో సీజే బీడీ కంపెనీ హెడ్ ఆఫీస్ ఎదుట బుధవారం 'టీయూసీఐలో ఐఎఫ్‌టీయూ' విలీన సభ వాల్ పోస్టర్లను ఐఎఫ్‌టీయూ నాయకులు ఆవిష్కరించారు. ఈసందర్భంగా వారు మాట్లాడుతూ.. ఈ నెల 20న నిర్వహించే సమావేశాని కి కార్మికులు అధిక సంఖ్యలో తరలివచ్చి విజయవంతం చేయాలని కోరారు. నాయకులు ముత్తెన్న, మనోజ్‌కుమార్, దేవదాస్, రాజేశ్వ ర్, సుదర్శన్ తదితరులు పాల్గొన్నారు.

నందిపేట్‌లో ఇంటింటి సర్వే

నందిపేట్(ఆర్మూర్): మండల కేంద్రంలో బుధవారం స్థానిక ప్రాథమిక ఆరోగ్యకేంద్రం ఆధ్వర్యంలో ఇంటింటి సర్వే నిర్వహించారు. మండలంలో డెంగీ జ్వరాలు ప్రబలుతున్న నేపథ్యంలో రాజనగర్ ప్రాంతంలో వైద్య సిబ్బంది సర్వే నిర్వహించారు. దోమల నివారణకు చర్య లు చేపట్టారు. దోమల మందు పిచికారీ, ఆయిల్ బాల్స్, బ్లీచింగ్ పౌడర్ వేయించారు. మండల వైద్యాధికారి ప్రవీణ్, సీహెచ్‌వో దేవ న్న, పద్మావతి, భాస్కర్, సురేందర్ పాల్గొన్నారు.

సమాచారం..

■ నేడు జిల్లా సాఫ్ట్‌బాల్ బాలుర జట్టు ఎంపిక

ఆర్మూర్‌టౌన్: పట్టణంలోని సాంఘిక సంక్షేమ బాలుర పాఠశాల క్రీడామైదానంలో గురువారం సబ్-జూనియర్ జిల్లా సాఫ్ట్‌బాల్ బాలుర జట్టును ఎంపిక చేయనున్నట్లు జిల్లా సాఫ్ట్‌బాల్ అసోసియేషన్ అధ్యక్ష, కార్యదర్శులు ప్రభాకర్‌రెడ్డి, గంగామోహన్ ఒక ప్రకటనలో తెలిపారు. ఈ ఎంపికల్లో పాల్గొనే క్రీడాకారులు 01-01- 2010 తర్వాత పుట్టిన వారు ఉండాలన్నారు. అర్హత, ఆసక్తి గల క్రీడాకారులు సాఫ్ట్‌బాల్ అకాడమీ కోచ్ నరేష్‌కు ఉదయం 8గంటల లోపు రిపోర్ట్ చేయలని ఆయన సూచించారు.

మాంసం ధరలు

చికెన్	ధరలు (కిలోకు)	డ్రెస్డ్	200
		లైవ్	140
స్కిన్‌లెస్	240	మటన్	800

బంగారం ధరలు (10గ్రాములు)

24 క్యారెట్స్	78,700	వెండి (కిలో)	96,000
22 క్యారెట్స్	72,612	- నిజామాబాద్ బిజినెస్	

కూరగాయల ధరలు(రూ.)

	హోల్‌సేల్	రిటైల్		హోల్‌సేల్	రిటైల్
టమాట	32	50	గాజరుగడ్డ	50	80
బెండకాయ	30	50	పచ్చిమిర్చి	60	90
బీరకాయ	40	70	దోసకాయ	30	50
దొండకాయ	30	50	ఆలుగడ్డ	30	50
బీర్నిసుకాయ	60	90	గోబిగడ్డ	25	50
కాకరకాయ	40	80	గోబిపువ్వు	40	60
వంకాయ	40	60	బీట్‌రూట్	35	60
పాలకూర	50	80	కరివేపాకు	40	70
మెంతికూర	50	80	చామగడ్డ	40	70
కొత్తిమీర	50	80	గోరుచిక్కుడు	50	80
పుదీనా	60	90	చిక్కుడుకాయ	50	80
క్యాప్సికం	60	90			

- సుభాష్‌నగర్

వెండితెర తెలుగు/హిందీ/ఇంగ్లీష్



ఉషా ప్రసాద్ మల్టీప్లెక్స్ (గీతా ఏషియన్)

స్క్రీన్-1	విశ్వం(తెలుగు)-10.30 4.25 10.20 దేవర పార్ట్-1 (తెలుగు)- 7.10
స్క్రీన్-2	మా నాన్న సూపర్ హీరో -10.30,4.35 వేట్టయన్(తెలుగు)-1.30 7.30
స్క్రీన్-3	వేట్టయన్ - 10.30,4.20,10.30 మా నాన్న సూపర్‌హీరో - 7.30

పీవీఆర్ మల్టీప్లెక్స్ (వేణు మాల్)

స్క్రీన్-1	జిగ్రా(తెలుగు)-12.15 దేవర పార్ట్-1(తెలుగు)- 3.35 మా నాన్న సూపర్ హీరో(తెలుగు)-7.10 మార్టిన్(తెలుగు)-10.10
స్క్రీన్-2	విశ్వం(తెలుగు)-12.35 3.50 7.05 10.20
స్క్రీన్-3	వేట్టయన్(తెలుగు)-11.50,8.30,10.00 మార్టిన్(తెలుగు)-3.20
స్క్రీన్ -4	మార్టిన్(తెలుగు)-10.00 మా నాన్న సూపర్ హీరో(తెలుగు)-1.10 జిగ్రా(తెలుగు) -7.20
లలితామహల్	దేవర పార్ట్-1(తెలుగు)
దేవి	మార్టిన్ (తెలుగు)
నటరాజ్	విశ్వం (తెలుగు)
విజయ్	దేవర పార్ట్-1(తెలుగు)